క్లుప్తంగా

కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు



బండి సంజయ్‌ను కలిసిన నాయకులు

బెజ్జంకి(సిద్దిపేట): కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్‌ను గురువారం ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీ సుభాష్ ఆధ్వర్యంలో గుగ్గిల్ల నాయకులు కరీంనగర్‌లో కలిశారు. గ్రామంలో చేపట్టవలిసిన కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు. కార్యక్రమంలో పంతంగి వెంకటేశ్, సంతోష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాలమ్మ సేవలు చిరస్మరణీయం



నివాళులర్పిస్తున్న నేతలు వివిధ పార్టీల నేతలు

ములుగు(గజ్వేల్): దివంగత ములుగు సర్పంచ్ చింతకింది బాలమ్మ సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి కొనియాడారు. బాలమ్మ వర్ధంతిని పురష్కరించుకుని ములుగులో గురువారం ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మూడేళ్లపాటు సర్పంచ్ పదవిలో కొనసాగిన బాలమ్మ గ్రామాభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు శ్రీనివాస్, రమేశ్‌రెడ్డి, మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు సలీం, బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జుబేర్‌పాష, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు భూపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, అరుణ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, బాల్‌రాజు, సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

బంగపడ్డ బతుకమ్మ కానుక



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నకోడూరు(సిద్దిపేట): తెలంగాణ ఆడపడుచులకు చీరలు కాదు కానుకలు ఇస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ పండుగ ముగిసిపోతున్నా నేటికీ బతుకమ్మ కానుక అందలేదని సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కాముని ఉమేశ్‌చంద్ర యద్దేవా చేశారు. చిన్నకోడూరులో మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, నాయకులు జంగిటి శ్రీనివాస్‌తో కలిసి గురువారం ఆయన మాట్లాడారు. కేసీఆర్ బతుకమ్మ పండుగకు చీరలు ఇస్తే రేవంత్ రెడ్డి కానుకలు ఇస్తానని నమ్మించి అధికారంలోకి వచ్చాక పథకాలకు పంగనామాలు పెట్టారని విమర్శించారు. బతుకమ్మ కానుక అందలేదని, మహాలక్ష్మి పథకం రాలేదని, కల్యాణలక్ష్మి తులం బంగారం ఊసేలేదని వాపోయారు.

అర్హులందరికీ ఇంటి స్థలాలివ్వండి



వినతిపత్రం అందజేస్తున్న భూనిర్వాసితులు

వర్గల్(గజ్వేల్): ఫుడ్‌ప్రాసెసింగ్ జోన్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఇంటి స్థలాలు కేటాయించాలని వర్గల్ భూనిర్వాసితులు కోరారు. భూనిర్వాసితులు గురువారం తహసీల్దార్ బాల్‌రాజుకు వినతి పత్రం అందజేశారు. అర్హులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, స్థలాలు అభివృద్ధి చేసి నిర్వాసితులకు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు దుర్గాప్రసాద్, ఉప్పరి గోపాల్, గోవర్ధన్ రెడ్డి, రమేశ్, నర్సింహులు, శ్రీనివాస్, స్వామి తదితరులు ఉన్నారు.

ఎంపీఓగా మోహన్‌నాయక్



మోహన్‌నాయక్

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల పంచాయితీ అధికారి(ఎంపీఓ)గా గుగులోతు మోహన్‌నాయక్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎంపీఓ కవికుమార్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. మోహన్‌నాయక్ సిద్దిపేట రూరల్ మండలంలోని మిట్టపల్లి గ్రామ గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.



చిన్నకోడూరు(సిద్దిపేట): అనంతసాగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చిన్నకోడూరు(సిద్దిపేట): పెద్దకోడూరులో...



గజ్వేల్‌రూరల్: అహ్మదీపూర్‌లో బతుకమ్మ సంబురాలు

బంగారు బతుకమ్మ ఉయ్యాలో..

జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామాల్లో వాడవాడలా బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటుతున్నాయి. మహిళలు, యువతులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి ప్రధాన చౌరస్తాల వద్ద ఒకచోటకు చేర్చి ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. బతుకమ్మల నిమజ్జనాల కోసం చెరువుల వద్ద అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు. నిమజ్జనం అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినం ఇచ్చిపుచ్చుకున్నారు.



జగదేవ్‌పూర్(గజ్వేల్): ఎల్లాయిగూడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సిద్దిపేటకమాన్: శివలింగం ఆకృతిలో బతుకమ్మ



చేర్యాల(సిద్దిపేట): బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నంగునూరు(సిద్దిపేట): నంగునూరులో..



మిరుదొడ్డి(దుబ్బాక): సంబరాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య



దుబ్బాకటౌన్: దుబ్బాకలో ...



బతుకమ్మ ఆడుతున్న మహిళలు



గజ్వేల్‌రూరల్: పాండవుల చెరువుకట్ట వద్ద..



హుస్నాబాద్: వర్షంలోనే బతుకమ్మల నిమజ్జనం



సిద్దిపేటజోన్: అరటిపళ్లు అందజేస్తున్న ముస్లింలు



వర్గల్(గజ్వేల్): వర్గల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సిద్దిపేట పట్టణంలోని హరిహర రెసిడెన్సీలో..



గజ్వేల్‌రూరల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

తిరిగి చేరిన అగ్నిమాపక వాహనం

సాక్షి ఎఫెక్ట్..

దుబ్బాక: దుబ్బాక నుంచి ఆరు నెలల క్రితం సిద్దిపేటకు తరలించిన అధునాతన టెక్నాలజీతో కూడిన ఫైరింజన్ ఎట్టకేలకు మళ్లీ దుబ్బాకకు గురువారం చేరుకుంది. దుబ్బాక నుంచి కొత్త వాహనాన్ని సిద్దిపేటకు తరలించి ఇక్కడికి పాత ఫైరింజన్‌కు ఇవ్వడంతో దుబ్బాక డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో పోరాటం చేసింది. ఈ క్రమంలో సాక్షి అనేక కథనాలు ప్రచురించింది. దీంతో ఫోరం అధ్యక్షుడు శ్రీకాంత్ డీఎఫ్ఓతో పాటు కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకపోగా ఆయన స్పందించారు. కలెక్టర్, డీఎఫ్ఓతో మాట్లాడి అధునాత టెక్నాలజీతో కూడిన ఫైరింజన్‌ను దుబ్బాకకు తీసుకవచ్చేందుకు కృషి చేశారు.



దుబ్బాకకు చేరిన ఫైర్ ఇంజన్

నేత్ర సమస్యలకు శాశ్వత పరిష్కారం

దుబ్బాకటౌన్: నేత్ర సమస్యలకు ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌లో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆ ఇనిస్టిట్యూట్ జూనియర్ అడ్మిన్ జితిన్ అన్నారు. ప్రపంచ అంధత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో గురువారం నేత్ర సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ళను ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. ప్రతిరోజూ ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కంటిచూపులో సమస్యలను గుర్తించడానికి త్వరలో ఇంటింట సర్వే నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శ్రీను, రాకేశ్, ప్రమోద్, నరేశ్, లక్ష్మణ్ తదితరులున్నారు.



అవగాహన కల్పిస్తున్న టెక్నీషియన్లు

ఎమ్మెల్యేపై కక్ష సాధింపు తగదు

దుబ్బాక: ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కాంగ్రెస్ కక్ష సాధింపు ధోరణిని అవలంభించడం తగదని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ర్యాకం శ్రీరాములు, మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ ఆసస్వామి, మాజీ ఎంపీటీసీ రాధామనోహర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి గురువారం మాట్లాడుతూఎమ్మెల్యేను పోలీసులు హౌజ్ అరెస్టు చేయడం దారుణం అన్నారు.

చికిత్స పొందుతూ మృతి



మేషర్(ఫైల్)

బెజ్జంకి(సిద్దిపేట): మద్యం మత్తులో క్రిమిసంహారక మందుతాగి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండంలోని తోటపల్లిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ కృష్ణారెడ్డి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మంజులకు ముగ్గరు కుమారులు పెద్ద కుమారుడు మేషర్(30) డ్రైవర్‌గా పనిచేస్తుండగా రెండో కుమారుడు సునీల్ భూపాలపల్లి జిల్లాలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో మేషర్ బుధవారం తోటపల్లి చెరువు కట్ట వద్ద క్రిమిసంహారక మందు తాగాడు. ఈ విషయాన్ని సోదరుడు సునీల్‌కు ఫోన్‌చేసి చెప్పాడు. వెంటనే తల్లి మంజుల అక్కడికి చేరుకుని మేషర్‌ను కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించింది. మెరుగైన చికిత్స కోసం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో గురువారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. సునీల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చెక్కుల పంపిణీ

వర్గల్(గజ్వేల్): మండలంలోని పలువురు లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. కుమ్మరి నర్సింహులుకు రూ.60వేలు, నాచారానికి చెందిన చంద్రశేఖర్‌కు రూ.16వేలు మంజూరైన చెక్కులను అందజేశారు.



మద్దూరు(హుస్నాబాద్): పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

శక్తి స్వరూపిణి.. జగజ్జనని

దేవీ శరన్నవరాత్రోత్సవాలు జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో వైభవంగా జరుపుతున్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా గురువారం వివిధ ఆలయాలు, మండపాల వద్ద దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో మహిళలు సామూహిక కుంకుమార్చనల్లో పాల్గొన్నారు. చిన్నకోడూరు, పెద్దకోడూరు గ్రామాల్లోని మండపాలలోని అమ్మవారికి మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాపయ్య, కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నకోడూరు(సిద్దిపేట): మండపం వద్ద హారతి తీసుకుంటున్న హరీశ్‌రావు



చేర్యాల(సిద్దిపేట): భవాని రుద్రేశ్వరాలయంలో అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

సంక్షిప్త వార్తలు

◆ **మున్సిపల్ సిబ్బందికి దుస్తులు అందజేత**



సిద్దిపేటజోన్: బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి కౌన్సిల్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ చైర్మన్ మంజుల, వైస్ చైర్మన్ కనకరాజు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మోహిజ్, వజీర్, రాజు, అధికారులు ప్రేరణ, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ **పోస్టర్ ఆవిష్కరణ**

కోహెడ(హుస్నాబాద్): మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఈ 27న బెజ్జంకి మండల కేంద్రంలో నిర్వహించనున్న ఎస్ఎస్సీ బహిరంగసభ పోస్టర్‌ను సేర్వో రాష్ట్ర కార్యదర్శి బొర్ర సురేశ్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు సుప్రీమ్ సేర్వో జ్ఞాన యోధ ఆర్ఎస్ ప్రవీణకుమార్ హాజరౌతున్నట్టు తెలిపారు. బాబు, శ్రీనివాస్, విజయ్, మహేశ్, పరశురాములు, శ్యామూల్, అంజని కుమార్, కృపాకర్, సంపత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

◆ **నిత్యావసర సరుకులు పంపిణీ**



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని 20వ వార్డులో విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులు, విద్యుత్, వాటర్ లైన్‌మెన్‌లకు వార్డు కౌన్సిలర్ మహ్మద్ రియాజొద్దీన్ గురువారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

◆ **క్రమశిక్షణ చర్యలు తప్పవు**



హుస్నాబాద్: బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూనే పార్టీకి చెడ్డపేరు తీసుకువస్తున్న వారిపై క్రమ శిక్షణ చర్యలు తప్పవని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు అన్వర్ పాషా, నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి హెచ్చరించారు. పార్టీ కార్యాలయంలో గురువారం వారు మాట్లాడారు. ఇప్పటికైనా వారు తీరు మార్చుకోవాలని సూచించారు. శ్రీనివాస్, సతీశ్, ప్రేమ్‌కుమార్, రాజు నాయక్, కనకరాజు, శివరాం పాల్గొన్నారు

◆ **ఈత మొక్కల పెంపకంతో ఎంతో మేలు**



సిద్దిపేటకమాన్: ఈత మొక్కల పెంపకంతో తమకు ఎంతోమేలు జరిగిందని గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు అన్నారు. ఒకటో వార్డు లింగారెడ్డిపల్లి చెరువుకట్టపై గతంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన ఈత మొక్కలు అందుబాటులోకి రావడంతో గురువారం కల్లుగీతను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అప్పట్లో లక్షలాది మొక్కలను నాటించి ఆదుకున్నారన్నారు. ఈత, తాటి కల్లుకు రోగాలను నయంచేసే గుణం ఉండడంతో కల్లుకు డిమాండ్ పెరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గీత కార్మికులు పాల్గొన్నారు.

◆ **ఎంబీబీఎస్ విద్యార్థికి సన్మానం**

నర్సాపూర్ : నర్సాపూర్‌లోని జగన్నాథరావు కాలనీకి చెందిన ఓ విద్యార్థి ఎంబీబీఎస్‌లో కన్వీనర్ కోటాలో సీటు పొందగా మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ గురువారం సన్మానించి అభినందించారు. కాలనీకి చెందిన బేగరి బాలయ్య బేగరిదీన దంపతుల కుమారుడు సుహాస్ నిర్మల్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఈ సందర్భంగా సన్మానించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.